

హరిహరా ఫిలింస్
1969
నాటకాల రాయుడు
నిర్మాత దిడ్డి శ్రీహరిరావు · దర్శకుడు ఎ. సంజీవి

తారాగణం

నాగభూషణం	కాంచన	మోహన్‌దాస్	యోగానంద్
పద్మనాభం	అనిత	దుర్గారావు	విల్సన్
సత్యనారాయణ	సీత	పెద్దన్న	పగడాల వేణు
పద్మశ్రీ నాగయ్య	హేమలత	కోటేశ్వరరావు	విజయరాధిక
ప్రభాకరరెడ్డి	త్యాగరాజు	సత్యవతమ్మ	మంజుల
రేపల్లె కృష్ణమూర్తి	సీతారాం	అన్నపూర్ణ	మొదలగువారు
చలపతిరావు	రామచంద్రరావు		

నిర్మాత :

డిడ్డి శ్రీహరిరావు

చిత్రానువాదం అండ్ దర్శకత్వం :


ఎ. సంజీవి

పూర్ణా రిలీజ్

హరిహర ఫిలిమ్స్

నాటకాల రాయుడు


• కథా సంగ్రహము •



నిజమైన కళాకారుడు తన జీవితాన్ని కళామతల్లికే అంకితంచేస్తాడు. చివరకు తన వాళ్ళకె నా దూరమవుతాడుగాని కళకు ద్రోహం చేయడు. కళాకారుడు కావాలనే ఆశతో సాహసంగా జీవితాన్ని గడపిన ఒక "నాటకాల రాయుని" జీవిత చరిత్ర ఎంతో ఉదాత్తంగా చిత్రించిన కథ.

నాటకాలాడి మహా నటుడు కావాలనుకున్నాడు బ్రతకలేని బడిపంతులు ఆవశేషయ్య ద్వితీయ పుత్రుడు బుచ్చిబాబు. చాలీచాలని జీతంతో జీవితాన్ని గడపాలనుకుంటున్న అన్న, అన్నిటినీ సర్దుబాటు చేసుకోగల వదిన, వయసుమళ్లిన తలిదండ్రులు, ఒక పెళ్లిగాని చెల్లెలుగల మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి బుచ్చిబాబు. మహా నటుడయ్యేందుకు కావలసిన సరంజామాలేమిటని సలహా అడిగితే మీసాలు గీయించమని చెప్పాడు నాటకాల హీరో ప్రేమకుమార్. చెప్పడమే తరువాయి అర్ధరాత్రి క్షవరానికి అర్ధరూపాయి ఎక్స్ట్రా ఇచ్చి మరీ గీయించుకొని పెరటిగుమ్మాన యిల్లుచేరాడు బుచ్చి. తల్లిపార్వతమ్మ, ముద్దుల చెల్లెలు లక్ష్మి బుచ్చికోసం కాచుకున్నారు. ఎంతదొడ్డిదారిన వచ్చినా తండ్రి దీవెనెలు మాత్రం తప్పలేదు బుచ్చికి. ఈ నాటకాల పిచ్చివద్దురాఅని నెత్తీ నోరు బాదుకున్నాడు తండ్రి కాని తన ధ్యేయం తనదే. ఆ పేడి మొకం చూడలేక తండ్రి గోలపెడితే తెల్లవారగానే తూనీగ రెక్కల్లాంటి మీసాలు తగిలించుకున్నాడు. చెల్లెలు లక్ష్మి పెళ్లి ఎంతో ఘనంగా జరిపిస్తానని అందరి ఎదుటా అంతకంటె ఘనంగా చెప్పాడు.

ఆఫీసులో నటించకూడదని మేనేజర్‌గారి వార్నింగు పుచ్చుకున్నా సహోద్యోగుల బలవంతంమీద మయసభ బ్రహ్మాండంగా నటించాడు. ద్రౌపదనుకొని మేనేజర్ పంచను ఊడబెరికాడు. వెనువెంటనే బుచ్చిబాబును రాచ



మర్యాదలతో ఉద్యోగం ఊడబెరకబడింది. మేనేజర్‌ను కాళ్లావేళ్లాపడి ప్రతిమాలాడు — ఇంకో రెండు నెలలు ఉద్యోగంలో వుంచమని, తన చెల్లెలుపెళ్లి నిశ్చయమైందనీ, ఇటువంటి తప్పు యిక జీవితంలో చెయ్యనని. కానీ ప్రయోజనం లేకపోయింది.


ఈ విషయం విన్న ఆదిశేషయ్య ఉగ్రుడై యింట్లోంచి పొమ్మన్నాడు. మహానటుడు కావాలని తల్లి దీవెనక్కై తపించిపోయాడు, బుచ్చి ఎంత అమాయకుడో అంత అభిమానస్థుడు కూడా! గొప్పనటుడైన తరువాతే తన తల్లి పాదాలనంటుతానని ప్రమాణంచేసిమరీ బయలు దేరాడు నాట్యకళావతంస, నటకాగ్రేసర బుచ్చి బాబులింగారు.

పట్నం వెళ్లి రంగమార్తాండ రాజశేఖరం నాటకం కంపెనీలో ఉద్యోగానికి ప్రయత్నించాడు. ఆయనకు నత్తి వుందని తెలియని బుచ్చి బాబు తనకుపెట్టబడిన పరీక్షలో ఆయన చెప్పి నట్లే రికార్డువేసినట్లు మరీచెప్పి ఉద్యోగంలేదు పొమ్మనిపించుకున్నాడు.

మహానటుడు కావాలనుకున్న పిచ్చిబుచ్చి నాటకాల హీరోయిన్ గీత యింట్లో అంట్లు తోమడానికి కుదిరాడు. రెండిడ్లీలు కడుపులో పడేసరికి బుచ్చి కడుపులోని మహానటుడు బుచ్చిబాబు పైకిలేచి హుషారుగా పాట మొదలెట్టాడు. గీత అతని కళాభిరుచిని గుర్తించి ఆ ఉత్సాహాన్ని సార్థకం చేయాలని రంగమార్తాండకు రికమెండ్‌చేస్తే అతను పెట్టిన మొదటి పరీక్షలోనే ఓడిపోయాడు. ఓటమి తిన్న బుచ్చిని వెన్నుతట్టి మహానటుడు కాగలడని ధైర్యాన్నిచ్చి రేయింబవళ్లు శిక్షణ యిచ్చింది — నెగాడు. కాదన్న రాజశేఖరం తన కంపెనీలోనే వేషమిచ్చాడు. పాత ఫక్కీలో వున్న నాటకరంగానికి నూతనాధ్యాయం సృష్టించి మహానటుడనిపించుకున్నాడు. గీత ఎంతో గర్వించింది. బుచ్చిపై ఆమెకుగల దయాభిమానాలు ప్రేమగా

మారాయి. ప్రేమ్‌కుమార్ తన వెంటపడుతున్నా లెక్కచేయక బుచ్చిబాబునే గాఢంగా ప్రేమిస్తున్న గీత మనస్సును బుచ్చిబాబు తెలుసుకోలేక పోయాడు.


ఒక ప్రక్క బుచ్చి కీర్తి ప్రతిష్ఠల నందుకొంటుంటే మరొకప్రక్క అతని కుటుంబ స్థితి నానాటికీ దిగజారిపోయింది. పెళ్ళి కాని కూతురుకోసం, ఇల్లువదలిన చిన్న కొడుకు కోసం దిగులుతో కృశించి తనువు చాలించింది పార్వతమ్మ. బుచ్చి తన తొలి సంపాదన తనవంతుగా చెల్లెలి పెళ్ళికై వెంటనే మనియార్డరుద్వారా పంపించివేశాడు. అప్పటినుండి ప్రతినెలా డబ్బును ఇంటికి పంపిస్తూనే వున్నాడు.



కీర్తి ప్రతిష్ఠలనందుకొని యింటికి వచ్చిన బుచ్చిబాబు కుటుంబ పరిస్థితి చూసి స్తబ్దుడౌతాడు. లక్షలాది ప్రజలకు ఆనందాన్ని పంచిన ఆ నటునకు యింటికి చేరేసరికి ఆవే కరువయ్యాయి. యింటికి చేరిన బుచ్చిఅన్న పేదరికాన్ని చూసి "మరి నేను నెలనెలా పంపించిన డబ్బేమైనట్లు?" అని ప్రశ్నించాడు. ఆ మాటలకు అన్న నిర్ఘాంతపోయాడు.

మరి ఆ డబ్బు ఏమైనట్లు? వదిన తప్ప ఆ యింట్లో ఎవ్వరూ ఆ డబ్బును అందుకోలేరే? ఆ మనియార్డర్లు ఎలా మాయమయ్యాయి ? తనకే మనసిచ్చిన గీత ప్రేమను బుచ్చి పొందగలిగాడా? తిరిగి తన నాన్నను, చెల్లెల్ని కలుసుకో గలిగాడా? అడుగడుగునా ఉత్సుకతను కలిగించే మిగిలిన కథను వెండితెరపై చూడండి !!

పాటలు - పద్యములు



పద్యము : 1 రచన : పద్మాది

పాడినవారు : పిఠాపురం, సుశీల

1. రాకుమారుడు : తేటగీతి

పట్టుపాన్పున వెన్నెల పరచినట్టుల
పసిడి వన్నెల నెమ్మోని పసదనాల
ఆశలూరించి దోబూచులాడు వయసు
రంభనైనను తలదన్ను రమణి సొగసు.

2. రాకుమారి . ఉ॥

వింటిని మీ మృగోక్తులను వింటిని గుండెలు
ఝల్లనంగ మే
ల్కొంటిని మీ పరాక్రమము కొంచె
తనంబును కూడవింటిని
మీవంటి మహానుభావులకు భావ్యమె నన్
ఎడబాసియుండ
ఆ తుంటరి మన్మథున్ గెలువ త్రోవను
చూపుడు వీరశేఖరా!

3. రాకుమారుడు : తేటగీతి

రథము సిద్ధము నీ మనోరథము తీర్ప
రాక్షస వివాహమున గొందు రమణి రమ్మ
మనసులో మమతలన్ గొల్చి మధువు చిలికి
మదనసామ్రాజ్యమేలు మన్మధుని గెల్చి

4. రాకుమారి : తేటగీతి

మదన సామ్రాజ్యమందు మన్మథులు మీరె
మనసులోవున్న మమతల మధువు మీరె
మగని సేవించు అర్ధాంగినగుచు మీదు
హృదయ సామ్రాజ్య పీఠాన ఒదిగియుందు

పాట 1 రచన : ఆత్రేయ


పాడినవారు : సుశీల

లక్ష్మి : నీలాల కన్నుల్లో మెల మెల్లగా
నిదురా రావమ్మా రావే - నిండారాగా వే
నెలవంక చలువల్లు పెదజల్లగా

నిదురా రావమ్మా రావే –
నెమ్మదిగా రావే ॥నీలాల॥
ఓ....
చిరుగాలిబాల పాడింది జోల పాడిందీ జోలా
చిగురాకు మనసు కనుపాపలందు
ఎగబోసెనమ్మా ఏవేవో కలలు
కలలన్నీ కళలెన్నో విరబూయగా
నిదురా రావమ్మా – నెమ్మదిగా రావే
॥నీలాల॥
ఓ....
నిదురమ్మ వొడిలో వొరిగింది రేయి
వూగిందీ లాలీ
గగనాన్ని చూచి ఒక కన్నుదోయి
వినిపించమందీ ఎన్నెన్నో కతలు
కతచెప్పి మురిపించి మరపించగా
నిదురా రావమ్మా రావే –
నెమ్మదిగా రావే ॥నీలాల॥

పద్యము 2 రచన : వడ్డాది
పాడినవారు : మాధవపెద్ది

ద్రౌపదీ! పంచభర్తృకా!



ధైర్యమూని రాజరాజుకు హృదయాన్ని
రగులజేసి
పారిపోలేవు పాండవ పత్నివైన
కడు పతివ్రతవని గర్వపడెదవేమో
ఐదుగురు పురుషులను పొందు అతివ వేశ్యా
అర్థమగు నీకు వస్త్రాపహరణ శిక్ష!

పాట 2 రచన : ఆత్రేయ
పాడినవారు : పిఠాపురం, కోరస్

బుచ్చి: రాముడా నారాయుడా
నాటకాల రాయుడా
స్వతంత్ర భారత పౌరుడా
నిరుద్యోగుల జనాభాలో ఒకడా
చేయు నిజమైన చెప్పు గురుడా
చెవిటోళ్లు వినాలి శిశువుడా
డా డా డా డా డ డ డ డ డా....

కోరస్: డా డా డా డా డా డ డ డ డ డా

బుచ్చి: తల్లీ! మహా తల్లీ
అయ్యయ్యో పిల్లలెక్కువయ్యారా తల్లీ!

కోరస్: పిల్లలెక్కువయ్యారా

బుచ్చి: అందుకని ఎదురిచ్చి ఆపరేషన్లా
ఎందుకయ్యా . .
ఎందుకయ్యా జనంసొమ్ము యింతవేస్టు

కోరస్: వేస్టు వేస్టు

బుచ్చి: నాలుగో బిడ్డకు పన్నులేయండి
అమ్మతోడు ఆపైన కంటే అడగండి
డీ డీ డీ డీ డీ డి డి డి డి డీ
చేదు నిజమైన చెప్పా గురుడా
చెవిటోళ్ళు వినాలి శిశువుడా
డా డా డా డా డ డ డ డ డా

బుచ్చి: రోజూ తాగే స్వానుభవంతో
పెద్దలు తాగొద్దన్నారు
తాగనివాళ్ళు నిజానిజాలు
తాగి తెలుసుకుంటారు
ఎందుకయ్యా
ఎందుకయ్యా జనం సొమ్ము ఇంతవేస్టు

కోరస్: వేస్టు వేస్టు


బుచ్చి: అంగట్లో అన్నీ పెట్టి
ధరలూ పెంచీ వేయండి
ధరలూ చూచి తాగినంత
తల తిరగాలండీ
అమ్మతోడు ఆపైన తాగితే అడగండి
హోయ్ డీ డీ డీ డీ డి డి డి డీ . .
॥రాయుడా॥

పాట 3 రచన ఆత్రేయ

పాడినవారు : ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం

బుచ్చి: ఇదీ జీవితమురా
ఇదే దాని కతరా
తంటాల బ్రహ్మయ్యా
తకరార్లు ఇవిరా
ఓ బుచ్చిబాబూ! అరె ఓ పిచ్చిబాబు
తలరాత ఒకే తికమక మకతిక
ముఖముఖానికి రకరకాలుగా
తికమక_మకతిక_తికమక ॥ఓ బుచ్చి॥
బడా యాక్టరు అవుతానంటూ


బదాయి కొట్టి వచ్చావు
భలే భలేరా
భలే భలేరా కొళాయిదగ్గర
అంట్లే తోమేవు
చివరకు అంట్లే తోమేవూ
ఓ అబ్బాయి
ఏ పనికైనా ఫిట్టు నువ్వు పిట్టు
ఇదికరకట్టు ఇది త్రోంపెట్టు
తోము తోము తోము తోము తకతోం
॥ఓ బుచ్చి॥
ప్రపంచమే ఒక నాటక రంగం
కదిలిస్తే చదరంగం
నవాబు వేషం వేసేవాడు
జవాను పని చేస్తాడు
చివరకు గరీబుగా ఛస్తాడు
ఓ అబ్బాయి
కళా జీవితం లక్కు ఒక ట్రిక్కు
ఒకరికి లక్కు ఒకరికి ట్రిక్కు
లక్కు ట్రిక్కు ట్రిక్కు లక్కు
॥ఓ బుచ్చి॥



ఒకడి ఆకలికి అంబలి నీళ్లు
ఒకడికి పాలూ పళ్లూ
భలే భలేరా
భలే భలేరా దగాల దేవుడు
బాగా పంచావు కోతికి బాబనిపించావు
ఓ బ్రహ్మయ్యా
నీ లీలలే గడబిడ ఎడ పెడ
నీ గడా బిడ టూ కెడా పెడా
గడబిడ ఎడపెడ గడబిడ . .
॥ఓ బుచ్చి॥

పాట 4 రచన : ఆత్రేయ
పాడినవారు : ఘంటసాల, పి. బి. శ్రీనివాస్,
సుశీల అండ్ కోరస్

బుచ్చి: నలభైకి దెబ్భైకి తేడా ఎంతా
మూడుపదుల ముప్పయ్యే అంటారంతా
గీత : నలభైకి డెబ్భైకి తేడా ఎంతా
మూడుపదుల ముప్పయ్యే అంటారంతా
బుచ్చి: అంతేకాదు ఋంకెంతో వుంది
గీత : నలభైలో మనుషులము



బుచ్చి: డెభ్భైలో మరి మన సఖులము
గీత : అప్పుడు అందరు ఒకరికి ఒకరం
బుచ్చి: ఇప్పుడైతే అయినాం ఎవరికి వాళ్ళం
అది ముందడుగో వెనుకడుగో
తిరిగి చూచుకుందాము
గీత : చూచి తేల్చుకుందాము . . ॥నలభై॥

నలభైలో....

బుచ్చి: నమస్కారం గురువుగారూ
ఒకరు: నమస్కారం మేష్టరు గారూ
రాజ : ఏమబ్బాయిలు యిలా వచ్చారు
బుచ్చి: చదువు కోసమండీ
మాకేవో సందేహాలండీ
పరీక్షలూ వస్తున్నాయండీ
ఫస్టుగ ప్యాసు కావాలండీ
కష్టపడి మము చదివించే
కన్నవాళ్ళ కడుపు పండాలండీ
నమస్కారం గురువుగారూ!
రాజ : భేష్ ! భేష్ !!
మీరేరా విద్యార్థులు
మీరేరా భారత భాగ్యవిధాతలూ
మీరేరా నా శిష్యులు

డెభ్భైలో....

రాజ : మిస్టర్ స్టూడెంట్ మిస్టర్ స్టూడెంట్
జస్ట్ ఎ మినిట్
బుచ్చి: గుడ్ మార్నింగ్ టీచర్
వాట్ నెక్స్ట్
కోరస్: వాట్ నెక్స్ట్
రాజ : క్లాసుకు రాకుంటే మానిరి
ప్యాసైతే నను బతికించినట్టు మరి
ముఖ్యమైన ప్రశ్నలు చెబుతానువినం
ముప్పై మార్కులుచాలు తెచ్చుకో
మిస్టర్ స్టూడెంట్
బుచ్చి: నో క్లాస్
రాజ : మిస్టర్ స్టూడెంట్
బుచ్చి: నో ప్యాస్
రాజ : మిస్టర్ స్టూడెంట్
కోరస్: నో క్లాస్

బుచ్చి: ఈ పాతచదువులిక డౌన్ డౌన్
కోరస్: డౌన్ డౌన్ . .
బుచ్చి: ఈ క్లాసులు ప్యాసులు డౌన్ డౌన్
కోరస్: డౌన్ డౌన్
బుచ్చి: స్ట్రైకులు చేస్తాం
హంగర్ స్ట్రైకులు చేస్తాం
కోరస్: స్ట్రైక్ స్ట్రైక్ స్ట్రైక్
నలభైలో....
ఒకరు: వందేమాతరం
ఇంకొకరు: వందేమాతరం
ఒకరు: వందేమాతరం
గీత : ఏమండీ ఏమండీ రూకలు లేవండీ
ఇంట్లో నూకలు లేవండీ
పెద్దవాళ్లం పస్తులున్నా
పిల్లల సంగతి ఏలాగండీ
బుచ్చి: ఇల్లూ వాకిలి పెళ్లాం పిల్లలు దేశం
తరువాతే
కోరస్: దేశం తరువాతే

బుచ్చి: తల్లి భారతి దాశ్యబంధము
తొలిగిన తరువాతే
కోరస్: తొలిగిన తరువాతే
బుచ్చి: నలభై కోట్ల ప్రజలకు ముక్తికలిగిననాడే
నాకూ నీకూ నరలోకానికి పండుగరోజే
కోరస్: వందేమాతరం
వందేమాతరం
వందేమాతరం
డెభ్భైలో....
గీత : శ్రీవారు శ్రీవారు పదవిలోకి వచ్చారే
మీరెంతో బలిసిపొయ్యారే
బుచ్చి: ఎన్నెన్నో త్యాగాలు చేశామూ
ఈ పదవికి అందువల్ల వచ్చామూ
కోరస్: అందరికీ ఉద్యోగాలు కావాలి
గీత : ఆ కేకలు ఏమండీ
ఆ మూకలు ఎవరండీ
బుచ్చి: ఎవరో ప్రజలు వాళ్లకు
ఏవేవో కావాలట
గీత : ఏమిటండీ ఈ అల్లరులు
ఇక దేశాన్నెలా నడిపిస్తారు

బుచ్చి: దేశం సంగతి దేముడి కెరుక
దీపముండగానే ఈ పదవి వుండగానే
ఇల్లు దిద్దుకుందాము
పిల్లా జెల్లా చల్లగ వుందాం ॥నలభై॥

పాట 5

రచన : ఆత్రేయ
పాడినవారు : ఘంటసాల, సుశీల
అండ్ కోరస్

బుచ్చి: ఇదేనా నేనెదురు చూచిన -
ప్రజాస్వామ్యం
ఇదేనా నే కలలుకన్న రామరాజ్యం
పదవుల వేటలతో
భాషల బీటలతో
మతాల ముసుగులతో
మూల మూల కొట్లాటలతో
ఈ కుక్కలు చించిన విస్తరేనా
ఈ నక్కలు తిరిగే నరకమేనా
ఇదేనా ఇదేనా ఇదేనా . .

కోరస్: ఆ....

గీత : ఈ చిచ్చును ఆర్పేవారే లేరా
నను రక్షించే వారెవరూ లేరా

కోరస్: ఆ....

బుచ్చి: అమ్మా ! అమ్మా !
వున్నానమ్మా శాసించూ దీవించూ -
మార్గం చూపించూ

గీత : ద్వేషించూ శిక్షించూ దుర్మార్గులను
ప్రేమించూ రక్షించూ దీనులను
ఈ ప్రగతి శంఖం పూరించు
ఈ పవిత్ర యజ్ఞం సాగించూ . .

బుచ్చి: కూర్చున్న కొమ్మను నరికే అజ్ఞానం -
నశించాలి
తనదే ఈదేశమని తనదే ఈభాగ్యమని
మనిషి మనిషి అనుకోవాలి. . హోయ్!

కోరస్: మనిషి మనిషి అనుకోవాలి

బుచ్చి: మంచి పౌరుడుగా తయారవ్వాలి

బుచ్చి: ధన బలంతో పదవికివచ్చి
చవట పల్లకి ఎక్కకూడదు

కోరస్: ఎక్కకూడదు

బుచ్చి: చదువుకున్న విజ్ఞాని వానికి
బోయి యికపై కాదు
కోరస్: కానే కాదు
బుచ్చి: శిఫారస్సుల మొహమాటాలు
చెల్లవు – ఇకపైనా
కోరస్: చెల్లవు యికపైనా
బుచ్చి: అర్హత గలవానికే అవకాశం ఎంతైనా
స్వార్థపరులు సోమరి పోతులే
దేశ ద్రోహులూ
కోరస్: దేశ ద్రోహులూ
బుచ్చి: వాళ్ళను మేపే పార్టీలన్నీ మాపేస్తాం
కోరస్: మాపేస్తాం
బుచ్చి: ఒకటే పార్టీ – చమటోడ్చి పనిచేసే
సమజీవుల పార్టీ
కోరస్: ఒకటే పార్టీ
బుచ్చి: దేశ సౌభాగ్యసౌధ నిర్మాణంలో
ప్రతి ఒకడు ఒక కూలి
ప్రతి ఒకడు ఇటుకలు మోయాలి
దేశం కళ కళ లాడాలి
కోరస్: దేశం కళ కళ లాడాలి

గీత : నా కల పండిన దీనాడే
నా కన్నుల పండుగ ఈనాడే
సమభావనులై సమజీవనులై
నా తనయులు మీరంతా
శతమానం భవతి
శతమానం భవతి . .

పాట 6 రచన : ఆత్రేయ
పాడినవారు : సుశీల

గీత : వేళచూడ వెన్నెలాయె
లోనచూడ వెచ్చనాయె
ఎందుకోమరి తెలియాదాయె
రేయి మాత్రం గడిచిపోయె ॥వేళ॥
కొమ్మ కొమ్మకు చిగుళ్లాయె
గుండె నిండా గుబుళ్లాయె
పువ్వు పువ్వున తుమ్మెదాయె
పొంగు వయసుతో పోరులాయె
ఎందుకోమరి తెలియదాయె
రేయి మాత్రం గడిచిపోయె ॥వేళ॥
కునుకు పడితే వులికి పడుటాయె
మెలకువైతే కునుకు రాదాయె

వల్లమాలిన వగలతోటే
భళ్ళు భళ్ళున తెల్లవారే
ఎందుకో మరి తెలియదాయె
రేయి మాత్రం గడిచిపోయే ॥వేళ॥
సరసమెరుగని చందమామ
చాటు మాటుగ సాగిపోయే
వెంటనున్న చుక్క కన్నె
జంటవుండీ ఒంటరాయే
ఎందుకో మరి తెలియదాయె
రేయి మాత్రం గడచిపోయే ॥వేళ॥

పాట 7 రచన : ఆత్రేయ
పాడినవారు: సుశీల,ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం

గీత : చిన్నవాడ వన్నెకాడ
అన్నెము పున్నెము ఎరుగనోడా
నిన్నడగనా ఒక మాట పిల్లగాడా
॥చిన్న॥
పువ్వు తీగ మొగ్గ తొడిగి
పొంగి పోవుచుప్పుడు

బుచ్చి: పొందికైన పందిరితో
పొత్తు కుదిరినప్పుడు
గీత : చలువల జాబిలీ చక్కలిగింతకు
కలువకన్నె గుండెలో ఏలవలపుచప్పుడు
ఏల ఏల ఏల . .
బుచ్చి: ఏమో ఏమో ఏమో ॥చిన్న॥
గీత : మనిషిని మనిషిని కలుపుకున్నదేమిటి
బుచ్చి: మరువలేని తిరుగులేని
మంచి మనసు ఒక్కటి
గీత : పగలుకు రేయిలా వెలుగుకు నీడలా
పరుగుతీయు పరువానికి ఏది నేస్తము
ఏది ఏది ఏది
బుచ్చి: ఏదో ఏదో ఏదో ॥చిన్న॥
గీత : తేనెకన్న తీయనైన బాధ ఏమిటి
బుచ్చి: అంది అందకాడించే ఆశలేమరి
గీత : నిన్నదాక నేను నేనే నువ్వు నువ్వే
నేటినుండి నువ్వే నేను నేనే నువ్వు
నువ్వు నువ్వు నువ్వే
బుచ్చి: నేనా నేనా నేనా ?



పాట 8 రచన : ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల

లక్ష్మి : ఓ...

నిరుపేద కనులు నెమరేసే కలలు
కురిసేను కన్నీళ్లు
మిగిలింది తుదకు తడిలేని బ్రతుకు
ఈ బీడు ఎదలోన సొదతీరగా
నిదురా రావమ్మా రావే -
నెమ్మదిగా రావే ॥నీలాల॥

ఓ ...

అడియాస బరువై నడిఏటి పడవై
తడమాడె మా రాత
మనసలిసి పోయె కథ ముగిసిపోదు
ఒడిచేర్చి ఓదార్చు ఒక తోడుగా
నిదురా రావమ్మా రావే -
నెమ్మదిగా రావే ॥నీలాల॥



కాంతి ప్రెస్, విజయవాడ-2. ఫోన్ : 5447

- సాంకేతిక నిపుణులు -

మాటలు గొల్లపూడి మారుతీరావు
పాటలు ఆచార్య ఆత్రేయ
పద్యాలు వడ్డాది
సాంగ్స్ - రీరికార్డింగ్ పి.వి. కోటే
శ్వరరావు, భరణి
సహాయకులు యం. రామచంద్రన్
జి. రాఘవాచార్యులు
స్టూడియో శ్రీ వెంకటేశ్వర సినీటోన్,
మద్రాసు
స్టిల్స్ పి.ఎస్.రామస్వామి, డి. వరదరాజు
విజయలక్ష్మి ఫోటో స్టూడియో,
మద్రాసు-18.
ప్రాసెసింగ్ వి.డి.యస్. సుందరం,
విజయా లేబొరేటరీస్
నేపథ్య గాయకులు ఘంటసాల, పి.బి.
శ్రీనివాస్, బాలసుబ్రహ్మణ్యం,
పిఠాపురం, మాధవపెద్ది అండ్ సుశీల
సెట్టింగ్స్ రాఘవులు అండ్ పార్టీ
దుస్తులు నారాయణరావు
సహాయకులు చంగయ్య, వెంకటేశ్వర్లు

మేకప్ పీతాంబరం, భద్రయ్య, రమేష్,
చక్రపాణి, రాజు
డ్యాన్స్ తంగప్పన్, శేషు, రాజు
సహాయకులు తార, విమల
కళ తోట
సహాయకుడు రాజు
కూర్పు టి. వి. బాలు
సహాయకులు రామచంద్రయ్య,
ఎ.వి. సుబ్రహ్మణ్యం
పబ్లిసిటీ కల్పన ఎంటర్ ప్రైజెస్
ప్రెస్ పబ్లిసిటీ నవరంగ్
ఆఫీస్ మేనేజర్ ఐ. కోటిలింగారావు
ప్రొడక్షన్ కంట్రోలర్ ఐ. నాగేంద్రరావు
నిర్మాణ నిర్వహణ టి. కె. ప్రసాద్, బి.ఎ.
సహకార దర్శకుడు మదమంచి అప్పారావు
సహాయ దర్శకులు అన్నే మోహనగాంధీ,
సాంబశివరావు
సంగీతం జి. కె. వెంకటేష్, గురజాల
కెమేరా కమల్ ఘోష్

వెల 15 పైసలు